గనుల్లో ఎమ్మెల్సీ అభ్యర్థి పర్యటన

గనిలో ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్‌రెడ్డి

నస్పూర్, నవంబర్ 25 : ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్, మెదక్, నిజామాబాద్ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్‌రెడ్డి సోమవారం కోల్‌బెల్ట్ ప్రాంతాల్లో పర్యటించారు. ఉదయం 6 గంటలకు ఇందారం క్రాస్‌రోడ్డు నుంచి సుమారు 100 బైక్‌లతో స్వయంగా బైక్ నడుపుతూ ర్యాలీ తీశారు. ఆర్కే న్యూటెక్ గనిని సందర్శించి, పట్టభద్రులను కలిశారు. ఎమ్మెల్సీ ఓటుపై అవగాహన కల్పించారు. సింగరేణిలో నూతన బొగ్గు గనుల ఏర్పాటుకు కృషిచేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లెత్తుల రాజేంద్రపాణి, జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్, శ్రీనివాస్, ఉపేందర్, కృష్ణారెడ్డి, మైదం రామకృష్ణ, ఉట్ల సత్యనారాయణ, అంబాల రాజ్‌కుమార్, యూత్ నాయకులు శ్రావణ్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్వీ తాండూర్ మండలాధ్యక్షుడిగా దోంగ్రి శ్రీకాంత్

నియామకపత్రం అందిస్తున్న బీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షుడు బడికెల శ్రావణ్

బెల్లంపల్లి/తాండూర్, నవంబర్ 25 : బీఆర్ఎస్వీ తాండూర్ మండలాధ్యక్షుడిగా దోంగ్రి శ్రీకాంత్ నియామకమయ్యారు. ఈ మేరకు ఆదివారం రాత్రి బెల్లంపలిల పట్టణంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు బడికెల శ్రావణ్ నియామక పత్రాన్ని అందించారు. మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య ఆదేశాల మేరకు నియామకపత్రాన్ని అందించినట్లు పేర్కొన్నారు. పార్టీ పటిష్టానికి అంకితభావంతో కృషి చేయాలని సూచించారు. తన నియమాకానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ శ్రీకాంత్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

ఒకరికి రెండేళ్ల జైలు

లక్షెట్టిపేట, నవంబర్ 25 : ఓ యువతిని మోషం చేసిన లక్షెట్టిపేట పట్టణంలోని ఆంధ్రబోర్‌కు చెందిన ఎట్టం అరుణ్‌కు రెండేళ్ల జైలు శిక్షతో పాటు, రూ.1500 జరిమానా విధిస్తూ లక్షెట్టిపేట జూనియర్ సివిల్ జడ్జి మహ్మద్ అసదుల్లా షరీఫ్ తీర్పునిచ్చినట్లు ఎస్ఐ సతీశ్ సోమవారం తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. 2017, నవంబర్‌లో మండలంలోని దౌడేపల్లి గ్రామానికి చెందిన ఓ యువతిని ప్రేమిస్తున్నానని, పెళ్లి చేసుకుంటానని మాయమాటలు చెప్పి శారీరకంగా లొంగదీసుకున్నాడు. తర్వాత పెళ్లికి నిరాకరించడంతో బాధితురాలు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. అప్పటి ఎస్ఐ బానోతు సమ్మయ్య కేసు నమోదు చేసి, అరుణ్‌ను కోర్టులో హాజరుపర్చారు. కోర్టు పీసీ వేణుతోపాటు, లైజనింగ్ ఆఫీసర్ గులాం దస్తగిరి సాక్షులను ప్రవేశపెట్టగా, పబ్లిక్ ప్రాసిక్యూటర్ అజెయ్ ఉల్లం సమక్షంలో విచారించారు. నేరం రుజువుకావడంతో జడ్జ్ శిక్ష ఖరారు చేశారు.

మహిళా శక్తి కార్యక్రమాలు సక్రమంగా నిర్వహించాలి

కుమ్రం భీం ఆసిఫాబాద్ కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే

మహిళా శక్తి సంఘాల సభ్యులతో మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే

తిర్యాణి, నవంబర్ 25 : మహిళాశక్తి కార్యక్రమాలు సక్రమంగా నిర్వహించాలని కుమ్రం భీం ఆసిఫాబాద్ కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే ఐకేపీ సిబ్బందికి సూచించారు. మండల కేంద్రంలోని జంగిబాయి మహిళా సామాఖ్య కార్యాలయాన్ని సోమవారం ఆయన సందర్శించారు. పలు రికార్డులను పరిశీలించారు. అనంతరం మహిళా సంఘాలు, కార్యాలయ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ప్రతీ సభ్యురాలు రుణాలు పొంది జీవనోపాధిని పెంపొందించుకోవాలని సూచించారు. సకాలంలో రుణం చెల్లించి, బ్యాంకు అధికారులకు సహకరించాలని తెలిపారు. అంతకుముందు మంగీ గ్రామాన్ని సందర్శించారు. అక్కడి ఆశ్రమ పాఠశాల ఆవరణ, మరుగుదొడ్లు, పరిసరాలు, నిత్యావసర సరుకుల గోదాము, తరగతి గదులను పరిశీలించారు. అధికారులకు పలు సూచనలు చేశారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనంతోపాటు, నాణ్యమైన విద్య అందించాలని ప్రధానోపాధ్యాయుడికి సూచించారు. అనంతరం గ్రామస్తులతో మాట్లాడారు. ఏఎన్ఎం సక్రమంగా విధులు నిర్వహించడంలేదని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. సబ్ సెంటర్‌కు మరమ్మతులు చేయించి, ఏఎన్ఎంను విధులు నిర్వర్తించేలా చూడాలని, అలాగే రోడ్డు నిర్మాణం లేక అనేక ఇబ్బందులు పడుతున్నామని వివరించారు. అనంతరం గుండాల గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా గిరిజనులు అనంతరం పల్లె దవఖానను తనిఖీ చేశారు. అన్ని రకాల సామగ్రితో పాటు మందులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. స్థానికంగా ఉంటూ గిరిజనులకు వైద్యం అందంచాలని వైద్యాధికారిణితో పాటు సిబ్బందికి సూచించారు. ఆయన వెంట డీడీ రమాదేవి, పీఆర్ ఏఈ ప్రభాకర్, డీఈ రాజన్న, ఏటీడీవో చిరంజీవి, అదనపు డీఆర్డీవో రామకృష్ణ, తహసీల్దార్ సూర్యప్రకాశ్, ఎంపీడీవో వేముల మల్లేశ్, ఆర్‌డబ్లూఎస్ ఏఈ కృష్ణతేజ, ఎస్ఐ తీగల మాధవ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

వడ్లు తిని 64 గొర్రెలు మృతి

హాజీపూర్, నవంబర్ 25 : పెద్ద మొత్తంలో వడ్లు తిని 64 గొర్రెలు మృతిచెందిన ఘటన హాజీపూర్ మండలం నంనూర్ గ్రామంలో చోటుచేసుకున్నది. వివరాల్లోకి వెళితే.. గ్రామానికి చెందిన గోపు రాజ్‌కుమార్, గోపు కొమురయ్య, గోపు రమేశ్, గోపు మల్లేశ్‌కు చెందిన గొర్రెలను శనివారం శివారులోని వ్యవసాయ క్షేత్రాలకు మేతకు తీసుకెళ్లారు. రోజు బాగానే ఉన్న గొర్రెలు ఆదివారం మేతకు వెళ్లగా, మధ్యాహ్నం నుంచి ఒక్కొక్కటిగా చనిపోయాయి. రాత్రి వరకు 30 గొర్రెలు మృతిచెందాయి. రాత్రి నుంచి హాజీపూర్ మండల వైద్యాధికారిణి శాంతి రేఖ ఆధ్వర్వంలో గొర్రెలకు చికిత్స అందిస్తున్నా ఫలితం లేకుండా పోయింది. సోమవారం ఉదయం వరకు మరో 34 గొర్రెలు చనిపోయాయి. మరో పదికిపైగా గొర్రెల పరిస్థితి విషమంగానే ఉన్నది. మృతిచెందిన వాటిలో రాజ్ కుమార్ చెందిన 17, కొమురయ్యకు చెందిన 16, రమేశ్‌కు చెందిన 15, మల్లేశ్ చెందిన 16 గొర్రెలున్నాయి. వైద్యురాలు వాటికి పోస్టుమార్టం నిర్వహించిగా, గొర్రెలన్నీ వడ్లు తిని చనిపోయినట్లు ధ్రువీకరించారు. యజమానుల అనుమానం మేరకు నిర్ధారణ కోసం వాటి అవయవాలను ఆదిలాబాద్‌లోని పశు వ్యాధుల డయాగ్నోస్టిక్ ల్యాబ్‌కు పంపినట్లు వైద్యురాలు తెలిపారు. గొర్రెల విలువ రూ.6 లక్షలపైనే ఉంటుందని, ప్రభుత్వం ఆదుకోవాలని భాదితులు కోరుతున్నారు.

స్పందించిన కలెక్టర్, ఎమ్మెల్యే

గొర్రెల మృత్యువాతపై కలెక్టర్ దీపక్ కుమార్, ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావ్ స్పందించారు. ఆర్థిక సాయం అందించేందుకు ముందుకువచ్చారు. ఒక్కోగొర్రెకు కలెక్టర్ తన ఫండ్ నుంచి రూ.2వేలు, ఎమ్మెల్యే రూ.వెయ్యి చొప్పున పరిహారం అందించనున్నరు.

బెల్లంపల్లి ఏరియాలో జీఎం సేఫ్టీ పర్యటన

మాట్లాడుతున్న రఘుకుమార్

రెబ్బెన, నవంబర్ 25 : బెల్లంపల్లి ఏరియాలో సోమవారం రీజియన్ జీఎం (సేఫ్టీ) రఘుకుమార్ పర్యటించారు. ఖైర్‌గూడ ఓసీపీకి చేరుకొని క్వారీలో రక్షణ ఏర్పాట్లు పరిశీలించారు. 55వ వార్షిక రక్షణ పక్షోత్సవాల నిర్వహణ కోసం ఏర్పాట్లు మమ్ముురం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ఏరియా జీఎం శ్రీనివాస్, పర్సనల్ మేనేజర్ రెడ్డిమల్ల తిరుపతి, ఎస్‌వోటూ జీఎం రాజమల్లు, పీఈ వీరన్న, మేనేజర్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల ఆరోగ్యంపై దృష్టిపెట్టాలి

కేజీబీవీలో వంట సామగ్రి గదిని పరిశీలిస్తున్న కలెక్టర్ కుమార్ దీపక్

మందమర్రి రూరల్, నవంబర్ 25 : ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థుల ఆరోగ్యంపై సిబ్బంది ప్రత్యేక దృష్టిపెట్టాలని మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మందమర్రి కేజీబీవీని సోమవారం ఆయన సందర్శించారు. తరగతి గదులు, వంటశాల, మూత్రశాలలు, పరిసరాలు, రిజిస్టర్లు, ఆహార సామాగ్రి నిల్వలు, భోజన నాణ్యతను పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు గల ఆహారాన్ని అందించాలని, విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధచూపాలని తెలిపారు. వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించే దిశగా ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధన చేయాలని, కార్యాచరణ ప్రకారం సిలబస్ పూర్తిచేయాలని తెలిపారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించారు. రిజిస్టర్లు, రికార్డులు, ధరణి పోర్టల్‌లో పెండింగ్ దరఖాస్తుల వివరాలను పరిశీలించారు. బొక్కలగుట్టలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి, అధికారులు, నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. తహసీల్దార్ సతీశ్ కుమార్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

గ్రాయత్రీ బ్యాంక్ బ్రాంచ్ ప్రారంభం..

సీసీసీ నస్పూర్, నవంబర్ 25 : నస్పూర్‌లో ఏర్పాటు చేసిన గాయత్రీ కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ 50వ బ్రాంచ్‌ను జిల్లా సహకార అధికారి సంజీవరెడ్డి, జిల్లా లీడ్ మేనేజర్ కే తిరుపతితో కలిసి కలెక్టర్ ప్రారంభించారు. 2000 సంవత్సరంలో ప్రారంభమైన గాయత్రీ బ్యాంక్.. తనదైన శైలిలో ముందుకు సాగుతున్నదన్నారు. బ్యాంక్ ప్రతినిధులు, ఖాతాదారులు పాల్గొన్నారు.

అర్జీలను వెంటనే పరిష్కరించాలి

ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్, నవంబర్ 25 : ప్రజావాణిలో అందిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో తక్షణమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కుమ్రం భీం ఆసిఫాబాద్ కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే సూచించారు. కలెక్టరేట్‌లో సోమవారం ఆసిఫాబాద్ ఆర్డీవో లోకేశ్వర్ రావుతో కలిసి అర్జీదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లాలోని పలువురు తమ సమస్యలపై అర్జీలు సమర్పించారు. సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ఫిర్యాదులపై చర్యలు తీసుకోండి

ప్రజావాణిలో అందిన ఫిర్యాదులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఎస్పీ డీవీ శ్రీనివాస్ రావు అధికారులకు సూచించారు. జిల్లా కేంద్రంలోని తన కార్యాలయంలో వివిధ మండలాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించారు. పోలీస్ ఉన్నతాధికారులు తదితరులున్నారు.

మంచిర్యాల కలెక్టరేట్‌లో..

నస్పూర్, నవంబర్ 25 : మంచిర్యాల కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్ మోతీలాల్, ఆర్డీవోలు శ్రీనివాస్‌రావు, హరికృష్ణతో కలిసి కలెక్టర్ కుమార్ దీపక్ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. జన్నారం, జైపూర్, లక్షెట్టిపేట, కాసిపేట, మంచిర్యాల, మందమర్రి, కోటపల్లి, గర్మిళ్ల, చెన్నూర్ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు దరఖాస్తులను స్వీకరించారు. సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

జిల్లాస్థాయి విద్యావైజ్ఞానిక ప్రదర్శనలు

నస్పూర్, నవంబర్ 25 : మంచిర్యాల పట్టణంలోని ట్రినిటీ హైస్కూల్‌లో నవంబర్ 30, డిసెంబర్ 1 తేదీల్లో జిల్లాస్థాయి విద్యావైజ్ఞానిక ప్రదర్శనలు నిర్వహించనుట్లు డీఈవో యాదయ్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. యాజమాన్య పాఠశాలల్లో 6 నుంచి 12వ తరగతి విద్యార్థులు అర్హులని, 30వ తేదీన ఉదయం 9 గంటలలోపు వేదిక వద్దకు ప్రదర్శనతో రావాలని సూచించారు. వివరాలకు జిల్లా సైన్స్ అధికారి మధుబాబు (98495 50200)ను సంప్రదించాలని సూచించారు.

బాక్సింగ్ పోటీల్లో విద్యార్థిని ప్రతిభ

నస్పూర్, నవంబర్ 25 : కాకతీయ యూనివర్సిటీలో ఈ నెల 24న జరిగిన బాక్సింగ్ మహిళల పోటీల్లో ప్రభుత్వ డిగ్రీ కళాశాలల సెకండియర్ విద్యార్థిని నబిలా ఆనం ప్రథమ స్థానంలో నిలిచింది. సోమవారం కళాశాలలో ప్రిన్సిపాల్ చక్రపాణి, స్పోర్ట్స్ ఇన్‌చార్జీ గోపాలకృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ నరేందర్‌రెడ్డి, అధ్యాపకులు గంగయ్య, హరీశ్, కుమారస్వామి, రాజయ్య, కనకలక్ష్మి, రసూల్ అభినందించారు.

ఓటర్ల జాబితాపై నేడు సమావేశం

కాసిపేట, నవంబర్ 25 : సాధారణ ఎన్నికలు-2024లో భాగంగా గ్రామ పంచాయతీల వారీగా సప్లమెంటరీ ఓటర్ల జాబితాపై కాసిపేట ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం ఉదయం 11:30 గంటలకు రాజకీయ పార్టీల మండలాధ్యక్షులతో సమీక్షా సమావేశం ఉంటుందని ఎంపీడీవో సత్యనారాయణ సింగ్ సోమవారం తెలిపారు. అన్ని పార్టీల మండలాధ్యక్షులు హాజరు కావాలని కోరారు.

బెజ్జూర్, నవంబర్ 25 : బెజ్జూర్ ఎంపీడీవో కార్యాయలంలో ఓటరు జాబితాపై రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు ఎంపీడీవో గౌరీ శంకర్ తెలిపారు. ఉదయం 11 గంటలకు ఆయా పార్టీల నాయకులందరూ హాజరు కావాలని కోరారు.

ఎస్ఐల బదిలీ

మంచిర్యాల అర్బన్, నవంబర్ 25 : మంచిర్యాలకు చెందిన ఇద్దరు ఎస్ఐలను బదిలీ చేస్తూ సోమవారం డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ కాళేశ్వరం జోన్-1 రామగుండం నుంచి ఉత్తర్వులు వెలువడ్డాయి. మంచిర్యాల టౌన్ ఎస్ఐ 3 సీఎచ్ సనత్ కుమార్ పెద్దపలిల జిల్లా జూలపల్లి మండలం ఎస్‌హెచ్‌వోకు బదిలీపై వెళ్లనున్నట్లు ఉత్తర్వుల్లో తెలిపారు. అలాగే రాంగుండం వీఆర్ కే వెంకటేశ్వర్‌రావు చెన్నూర్ టౌన్ ఎస్ఐ-2గా బదిలీపై వస్తున్నట్లు పేర్కొన్నారు.

కొనుగోలు కేంద్రం ప్రారంభం

వేమనపల్లి, నవంబర్ 25 : మండలంలోని జిల్లెడ, సూరారం, దస్నాపూర్, నీల్వాయి, కొత్తపల్లి, నాగారం, మంగెనపల్లి గ్రామాల్లో సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సోమవారం మాజీ జడ్పీటీసీ ఆర్ సంతోష్‌కుమార్, సింగిల్ విండో చైర్మన్ కుబిడె వెంకటేశం, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు సాబీర్ అలీ ప్రారంభించారు. వైస్ ఎంపీపీ ఆత్రం గణపతి, మాజీ సర్పంచులు గాలి మధు, భగవంత్, మధూకర్‌గౌడ్, నాయకులు సత్యనారాయణ, చంద్రశేఖర్, శ్రీనివాస్‌రెడ్డి, సమ్మిరెడ్డి, రైతులు పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

తిర్యాణి, నవంబర్ 25 : పర్ధాన్ హిరాసుక్క జన్‌జాతి సంఘం నూతన కార్యవర్గాన్ని సోమవారం జిల్లా కేంద్రంలోని ఆదివాసీ భవనంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ సంఘం జిల్లా నాయకులు సిడాం రాంకిషన్, జీ లక్ష్మణ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జాతీయ కమిటీ సలహదారులుగా దుర్వ శంకర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా జీ సుభాష్, జిల్లా గౌరవాధ్యక్షుడిగా నైతం రాంచందర్, అధ్యక్షుడిగా పెందోర్ ధర్ముతో పాటు, 50 మంది సభ్యులను ఎన్నుకున్నట్లు వివరించారు.

స్వెట్టర్ల పంపిణీ

పెంచికల్‌పేట్, నవంబర్ 25 : చెడ్వాయి జడ్పీ సెకండరీ పాఠశాలలో సోమవారం ఉపాధ్యాయుడు తంగడిపెల్లి రాకేశ్ తల్లి దండ్రులు శాంత-దత్తు, మరో ఉపాధ్యాయుడు దత్తు తండ్రి బాపు స్మారకార్థం 40 మంది విద్యార్థినులకు స్వెట్టర్లను అందించగా, ఎంఈవో రమేశ్‌బాబు, పీఆర్టీయూసీ జిల్లా అధ్యక్షుడు ఏటుకూరి శ్రీనివాస్‌రావు పంపిణీ చేశారు. అదర్శ పాఠశాల చైర్మన్ తారగ, పీఆర్టీయూ పెంచికలపేట్ మండలాధ్యక్షుడు జీ యాదగిరి, ఎంపీపీఎస్ హెచ్ఎం అశోక్ చందర్, మాజీ ఎంపీటీసీ సీహెచ్ సత్తయ్య, కార్యదర్శి సీహెచ్ రాకేశ్, గ్రామ పెద్దలు ఎస్‌కే బాబు, ఇస్మాయిల్, వెంకటేశ్, గౌతం, రవి, ఉపాధ్యాయులు సంతోష్ కుమార్, ఎం రాజకమలాకర్ రెడ్డి, శిల్ప, సీహెచ్ సుమిత, స్వప్న, అబ్దుల్ తదితరులు పాల్గొన్నారు.

గ్యాస్ సిలిండర్లు సీజ్

కాగజ్‌నగర్, నవంబర్ 3 : కాగజ్‌నగర్ పట్టణంలోని పలు హోటళ్లలో అక్రమంగా వినియోగిస్తున్న గ్యాస్ సిలిండర్లను సోమవారం సీజ్ చేసినట్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీలు శ్రీనివాస్, రాజ్‌కుమార్ తెలిపారు. విశ్వసనీయ సమాచారం మేరకు పట్టణంలోని న్యూ స్వాగత్, శ్రీ మహాలక్ష్మి, ఏ-1 హోటళ్లలో తనిఖీ చేససినట్లు పేర్కొన్నారు. కమర్షియల్ గ్యాస్‌కు బదులుగా గృహావసరాలకు ఉపయోగించే సిలిండర్లు ఉపయోగిస్తున్నట్లు గుర్తించి, ఏడు సిలిండర్లు సీజ్ చేసినట్లు స్పష్టం చేశారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్, నవంబర్ 25 : ఆసిఫాబాద్‌లో సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో పట్టణానికి చెందిన షేక్ రేహాన్ (17) అక్కడికక్కడే మృతిచెందాడని సీఐ బుద్ధె రవీందర్ తెలిపారు. పట్టణానికి చెందిన రేహాన్ బైక్‌పై సర్వీస్ రోడ్డు గుండా కాగజ్‌నగర్ వైపు వెళ్తున్నాడు. ఈ క్రమంలో రాంగ్‌రూట్‌లో వచ్చిన ట్రాక్టర్.. బైకును, ఆటోను ఢీ కొట్టింది. తీవ్రంగా గాయపడ్డ రేహాన్ అక్కడికక్కడే మృతిచెందాడు. ఆటోలో ఉన్న మహిళలకు ఎలాంటి గాయాలూ కాలేదు. రేహాన్ తండ్రి షేక్ సలీం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

BUSINESS OFFER

★సిబిల్ స్కోర్ పెంచబడును ఇంటి పై లోన్ / ఓపెన్ ప్లాట్ లోన్ / బిజినెస్ లోన్/పర్సనల్ లోన్ పెద్దపల్లి సంప్రదించవలసిన సెల్ నెంబర్ : 9346756075 NTK-325449

CHANGE OF NAME

I, BACHU GAJANAN (Old name) S/o. Madhav Bachu R/o. H.No. 4-3-140, Dwarkanagar, Adilabad is hereby change my name as "BACHUWAR GAJANAN" (New name) as per all Identification proofs, Holding Passport No. L3760063 Dt.15.07.2013 to 14.07.2023 Issued at Hyderabad Hence Declare.

CHANGE OF NAME

I, BACHU VANITHA (Old name) W/o. Bachu Gajanan R/o. H.No. 4-3-140, Dwarkanagar, Adilabad is hereby change my name as "BACHUWAR VANITHA" W/o. BACHUWAR VANITHA (New name) asper all Identification proofs, Holding Passport No. L3776144 Dt. 24.07.2013 to 23.07.2023 Issued at Hyderabad Hence Declare.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
బెల్లంపల్లి: 91827 77671, 91827 77677

కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

బహుమతులు సాధించిన విద్యార్థులు

బెల్లంపల్లి, నవంబర్ 25 : మంచిర్యాల జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అథ్లెటిక్స్ (అండర్-8, 10, 12) పోటీల్లో కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు బహుమతులు సాధించినట్లు పాఠశాల డైరెక్టర్ ఈరబత్తుల రవిప్రసాద్, ప్రిన్సిపాల్ రాజా రమేశ్ తెలిపారు. స్టాం డింగ్ బ్రాడ్ జంప్(అండర్-8)లో వరుణ్‌కుమార్ (3వ తరగతి) గోల్డ్ మెడల్, 50 మీట ర్ల పరుగుపందెంలో బ్రాంజ్ మెడల్ సాధించాడు. జావెలిన్ త్రో(అండర్-10)లో ఎం నిరూప్ (4వ తరగతి) బ్రాంజ్ మెడల్, అలాగే అండర్-12 విభాగంలో ఎన్ సహస్య(5వ తరగతి) సిల్వర్ మెడల్ సాధించినట్లు పేర్కొన్నారు. వీరితో పాటు పీఈటీలు వీ మల్లేశ్ యాదవ్, సల్పల సంతోష్‌ను ప్రత్యేక అభినందించారు. గుడిపేటలో ఈ నెల 23న జరిగిన జిల్లా సబ్ జూనియర్ అథ్లెటిక్స్ జావెలింగ్ త్రో (అండర్-10)పోటీల్లో ఆక్స్‌ఫర్డ్ పాఠశాల విద్యార్థి గౌసుద్దీన్ ద్వితీ య బహుమతి సాధించాడు. రాష్ట్ర స్థాయి పోటీలకు కూడా ఎంపికయ్యాడు. హెచ్ఎం వంగళ చక్రపాణి, ఉపాధ్యాయుడు దుర్గాప్రసాద్, కోచ్ సంతోష్ అభినందించారు.

సింగరేణి ఉద్యోగులకు స్వెట్టర్లు అందించాలి

సీసీసీ నస్పూర్, నవంబర్ 25 : చలి తీవ్రతను దృష్టిలో పెట్టుకొని సింగరేణి ఉద్యోగులు, కాంట్రాక్ట్ కార్మికులకు యాజమాన్యం వెంటనే స్వెట్టర్లు అందించాలిని టీబీజీకేఎస్ ప్రధాన కార్యదర్శి కేతిరెడ్డి సురేందర్‌రెడ్డి, ఏరియా ఉపాధ్యక్షుడు పెట్టం లక్ష్మణ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా శ్రీరాంపూర్‌లో వారు విలేకరులతో మాట్లాడారు. సెప్టెంబర్ నెలలో ఇవ్వాల్సిన స్వెట్టర్లు నవంబర్ నెలా గడుస్తున్నా అందజేయకపోవడం బాధాకరమన్నారు. ఇక్కడ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి బండి రమేశ్, సంయుక్త కార్యదర్శి పానుగంటి సత్తయ్య, కేంద్ర చీఫ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి పొగాకు రమేశ్, ఆర్గనైజింగ్ కార్యదర్శి అన్వేష్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

తాళం వేసిన ఇంట్లో చోరి

మంచిర్యాల అర్బన్, నవంబర్ 25 : పట్టణంలోని 33వ వార్డు చింతపండువాడలోని చిట్ల దిలీప్ కుమార్ ఇంట్లో ఆదివారం రాత్రి చోరీ జరిగినట్లు ఎస్ఐ ప్రవీణ్ కుమార్ తెలిపారు. దిలీప్ కుమార్-సంధ్యారాణి దంపతులు 20న గుజరాత్‌లోని ద్వారకాకు వెళ్లారు. సోమవారం ఉదయం ఇంటి ముందు సీపీ కెమెరాలు కిందపడి, తలుపు తాళం తీసి ఉండడాన్ని గమనించినన పక్కింటి రాజ్‌కుమార్ డయల్ 100కు సమాచారం అందించాడు. పో లీసులు అక్కడికి చేరుకొని పరిశీలించారు. బీరువా పగలగొట్టారని, తులంనర బంగారం ఎత్తుకెళ్లారని ఎస్ఐ తెలిపారు. సంధ్యారాణి అన్నయ్య వెంకటేశ్వర్లు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ఏఎస్ఐ ఇంట్లో చోరి

కౌటాల, నవంబర్ 25 : సిర్పూర్ (టీ) మండల కేంద్రంలోని ఏఎస్ఐ అంగరి సాయి బాబా ఇంట్లో ఆదివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు దొంగతనానికి పాల్పడ్డారు. ఏఎస్ఐ సాయి బాబా కౌటాల పోలీస్‌స్టేషన్‌లో ఆదివారం రాత్రి విధులకు హాజరు కాగా, ఇంట్లో ఎవరూ లేకపోవడంతో 2.5 తులాల బంగారం, 25 తులాల వెండి దొంగిలించినట్లు ఎస్ఐ విక్రమ్ తెలిపారు. ఏఎస్ఐ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

అటవీ హక్కులపై అవగాహన

కాసిపేట, నవంబర్ 25 : సెంటర్ ఫర్ పీపుల్స్ ఫారెస్ట్రీ(సీపీఎఫ్), భారత్ రూరల్ లైవ్లీ వుడ్ ఫౌండేషన్(బీఆర్ఎల్ఎఫ్) ఆధ్వర్యంలో సోమవారం కొత్త తిరుమలాపూర్, పాత తిరుమలాపూర్, భగవంత్‌పూర్ గ్రామాల్లో కమ్యూనిటీ ఫారెస్ట్ రైట్స్‌పై అవగాహన కల్పించారు. ముందుగా గ్రామంలో ర్యాలీ తీశారు. అనంతరం పలు కమిటీలను ఎన్నుకున్నారు. కుమ్రం భీం యువజన సంఘం అధ్యక్షుడు పెంద్రం హన్మంతు, గ్రామ పటేళ్లు టేకం శ్రీనివాస్, కుమ్రం భగవంతరావు, టేకం భీం, సీపీఎఫ్ సిబ్బంది కవిత, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

యోగా శిక్షణ సద్వినియోగం చేసుకోవాలి

యోగా శిక్షణ తరగతులను ప్రారంభిస్తున్న కమిషనర్ వెంకటేశ్వర్లు

మందమర్రి, నవంబర్ 25 : మందమర్రి పట్టణంలోని ఆయుర్వేద దవాఖానలో ఆయుష్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న యోగా శిక్షణ తరగతులను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ నిలిగొండ వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ శిక్షణ తరగతులను సోమవారం ఆయన ప్రారంభించారు. ప్రతి రోజు